క్లుప్తంగా

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన



అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్):అగ్ని ప్రమాదాల నివారణ గురించి ప్రతి ఒక్కరూ కనీస అవగాహన పెంచుకోవాలని అజిత్‌సింగ్‌నగర్ అగ్నిమాపక కేంద్రం అధికారి ఎస్.రమేష్ సూచించారు. 14 నుంచి 20వ తేదీ వరకూ జరగనున్న అగ్నిమాపక వారోత్సవాలను శుక్రవారం ఆయన ప్రారంభించారు. పాయకాపురం చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు ఆ కేంద్రంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. విద్యుత్ పరికరాల నుంచి, వంటచేసే సమయంలో గ్యాస్ లీకై అగ్ని ప్రమాదాలు చోటుచేసుకున్నప్పుడు ముందుగా ఏమి చేయాలి, అగ్ని ప్రమాదాలు చోటుచేసుకోకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలనే విషయాలను ప్రజలకు ఆయన వివరించారు. స్టేషన్ సిబ్బంది శరస్ కుమార్, బుచ్చిబాబు, కోటేశ్వరరావు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదానానికి రూ.54 వేలు విరాళం



పెనుగంచిప్రోలు: గ్రామంలో ఉన్న శ్రీతిరుపతమ్మవారి ఆలయంలో నిత్యాన్నదాన పథకానికి శుక్రవారం గుంటూరుకు చెందిన రెడ్డిబత్తిన ప్రభాకర్‌రెడ్డి కుటుంబ సభ్యులు రూ.54 వేలు ఆలయ చైర్మన్ ఇంజం చెన్నకేశవరావు చేతుల మీదుగా అందజేశారు. హైదరాబాద్‌కు చెందిన మండవ చంద్రకాంత్, తిరుపతమ్మ దంపతులు రూ.10,116 అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు దాతలను అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ పాలకవర్గ సభ్యులు కోలా రామారావు తదితరులు పాల్గొన్నారు.

ట్రస్టు ద్వారా వృద్ధురాలికి ఆర్థిక సాయం

కృష్ణలంక(విజయవాడతూర్పు):రాణిగారితోట, 17వ డివిజన్‌లో కిడ్నీ సమస్యతో బాధపడుతున్న నడికొప్పుల సూర్యావతికి దేవినేని నెహ్రూ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ.2 వేల ఆర్థిక సాయం అందజేశారు. శుక్రవారం డివిజన్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ తంగిరాల రామిరెడ్డి సూర్యావతికి నగదు అందజేశారు. ఈ సందర్భంగా రామిరెడ్డి మాట్లాడుతూ గతంలో సూర్యావతి టీడీపీలో ఉండగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ప్రతి నెలా రూ.2 వేలు ఇచ్చేవారని, కానీ ఆమె కుమార్తె వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటుందనే అక్కసుతో ఆమెకు ఇస్తున్న సాయం ఆపివేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఆమె అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థికంగా ఇబ్బందులు పడుతుందని, ఈ విషయాన్ని వైఎస్సార్ సీపీ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే ఆయన స్పందించి ట్రస్ట్ ద్వారా ప్రతి నెలా రూ.2 వేలు ఆర్థిక సాయం మంజూరు చేశారన్నారు. అందులో భాగంగా ఏప్రిల్ నెలకు సంబంధించిన నగదు అందజేశామన్నారు.

ముగిసిన ఆక్యుప్రెషర్ వైద్య శిబిరం



పటమట(విజయవాడతూర్పు): అనంత్ డైమండ్స్ షోరూం వద్ద బృందావన్ కాలనీలో నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న ఆక్యుప్రెషర్, అయస్కాంత చికిత్స శిబిరం శుక్రవారంతో ముగిసింది. ఆక్యుప్రెజర్ థెరపిస్ట్ డాక్టర్ తన్‌రాజ్‌చౌదరి, డాక్టర్ రేవంత్‌చౌదరి టీం ద్వారా దీర్ఘకాలిక సమస్యలున్న పలువురికి చికిత్స చేశారు. మంచి ఫలితాలను అందించినందుకు కృషి చేసిన వైద్య బృందానికి కృతజ్ఞతలు చెప్పారు. అనంతరం వారందరికీ సర్టిఫికెట్ల ప్రదానం జరిగింది. అనంత్ డైమండ్స్ అధినేతలు భానుప్రకాష్, విష్ణుప్రియ, అవోపా రాష్ట్ర అధ్యక్షురాలు ఆరేటి నిర్మల పాల్గొన్నారు.

అదనపు కట్నం వేధింపులపై కేసు

చిట్టినగర్(విజయవాడపశ్చిమ):అదనపు కట్నం కోసం వేధింపులకు గురి చేస్తున్న భర్తపై మహిళ కొత్తపేట పోలీసులకు ఫిర్యాదు చేయగా శుక్రవారం కేసు నమోదు చేశారు. వించిపేట ఇస్మాయిల్ వీధికి చెందిన గూడపాటి సుప్రియకు గుడివాడకు చెందిన రామారావుతో 2014లో వివాహమైంది. రామారావు రైల్వేలో ఉద్యోగం చేస్తుంటాడు. వివాహ సమయంలో భారీగా కట్నం, ఇతర లాంఛనాలు ఇచ్చారు. వివాహం అనంతరం పంజాసెంటర్‌లోని రైల్వే క్వార్టర్స్‌లో కాపురం పెట్టారు. సుప్రియ 186 సచివాలయంలో ఎడ్యుకేషన్ సెక్రటరీగా ఉద్యోగం చేస్తోంది. కొంత కాలంగా రామారావు భార్యను సరిగా పట్టించుకోకపోవడమే కాకుండా ఇతరులతో వివాహేతర సంబంధాలు అంటకడుతూ వేధింపులకు గురి చేయసాగాడు. ఇటీవల పుట్టింటికి వెళ్లి అదనపు కట్నం తీసుకురావాలని వేధించడంతో బాధితురాలు పుట్టింటికి చేరింది. భర్త వేదింపులపై పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.



ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో నివాళులర్పిస్తున్న జమలపూర్ణమ్మ తదితరులు



వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ కార్యాలయంలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న గౌతంరెడ్డి



32వ డివిజన్‌లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం



62వ డివిజన్ ఎల్‌బీఎస్‌నగర్‌లో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం



డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వీరంకి గోకర్ణేశ్వరరావు

అంబేడ్కర్ ఆశయాలు స్ఫూర్తిదాయకం

వాడవాడలా అంబేడ్కర్ జయంతి

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విద్యకు అత్యంత ప్రాధాన్యతనిచ్చారని ఏపీసీపీడీసీఎల్ సీఎండీ జె పద్మాజనార్దనరెడ్డి అన్నారు. గవర్నర్‌పేటలోని ఏపీసీపీడీసీఎల్ సర్కిల్ కార్యాలయంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి నిర్వహించారు. తొలుత అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పద్మజనార్దనరెడ్డి మాట్లాడుతూ చదువు సంస్కారాన్ని నేర్పుతుందని, ఆ సంస్కారం మానవ వికాసానికి, సమాజాభివృద్ధికి దోహద పడుతుందన్నారు. బీఆర్ అంబేడ్కర్ తన జీవితంలో చదువుకే తొలి ప్రాధాన్యం ఇచ్చారన్నారు. ప్రతి ఒక్కరూ చదువుకుని ఈ దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ప్రతి వ్యక్తికీ ఈ దేశ వనరులు, అవకాశాలను సమానంగా ఇవ్వాలన్న అంబేడ్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. టెక్నికల్ డైరెక్టర్ బి. జయభారతరావు, జిల్లా సూపరింటెండెంట్ ఇంజినీరు ఎ. మురళీ మోహన్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు,అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. గవర్నర్‌పేటలోని వైఎస్సార్ సీపీ అదనపు కార్యదర్శి తోట శ్రీనివాసరావు కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు దాసం దుర్గారావు, అన్నపురెడ్డి రామిరెడ్డి, ఎర్రంశెట్టి శీను, బత్తుల శివ, కాటూరి చంద్రశేఖర్, దాసరి భరద్వాజ, కె ఫణి, కాకర్ల హరి, దాసు తదితరులు పాల్గొన్నారు. బందరు రోడ్డులోని ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో సంస్థ చైర్ పర్సన్ జమల పూర్ణమ్మ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. సమ సమాజ స్థాపనకు అంబేడ్కర్ తన జీవితాన్ని ధారపోశారన్నారు. పేద బడుగు వర్గాలు, దేశ అభ్యుదయం కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు అని కొనియాడారు. గ్రంథాలయాధికారిణి కె.రమాదేవి, జి. ఉమారాణి, దాసి రమేష్, సిబ్బంది రాంబాబు, జె.శంకర్, కుమార్ ఫణి బాబు, దుర్గాంబ తదితరులు పాల్గొన్నారు.

దేశాభివృద్ధిలో అంబేడ్కర్ సేవలు ఎనలేనివి

అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్):బడుగు, బలహీన వర్గాల ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని, దేశాభివృద్ధిలో ఆయన అందించిన సేవలు ఎనలేనివని ఎమ్మెల్సీ ఎండీ రుహుల్లా అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత, బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి సింగ్‌నగర్ 59వ డివిజన్‌లోని వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద శుక్రవారం ఘనంగా నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన ముందుగా 59వ డివిజన్ కార్పొరేటర్ ఎండీ షాహీనా సుల్తానాతో కలిసి అంబేడ్కర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ మహనీయుడి అడుగుజాడల్లోనే మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పయనిస్తూ అంబేడ్కర్ కన్న కలలను సాకారం చేసి చూపుతున్నారన్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు ఎండీ హఫీజుల్లా, చింతా శ్రీను, దేవిరెడ్డి రమేష్‌రెడ్డి, షేక్ అమిత్, రాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



మాచవరం ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ కళాశాలలో...

అంబేడ్కర్ చిరస్మరణీయుడు.... ఎమ్మెల్యే మల్లాది విష్ణు

మహోన్నతమైన రాజ్యాంగం ద్వారా దేశ ప్రజలకు దశ దిశను నిర్దేశించిన బాబాసాహెబ్ అంబేడ్కర్ చిరస్మరణీయుడని ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్, ఎమ్మెల్యే మల్లాది విష్ణు కొనియడారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి కార్యక్రమం వాంబేకాలనీ హెచ్‌బ్లాక్‌లో నిర్వహించారు. 61వ డివిజన్ కార్పొరేటర్ ఉమ్మడి రమాదేవితో కలిసి ఆయన అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అంబేడ్కర్ చేసిన కృషి అభినందనీయమని చెప్పారు. సమసమాజాన్ని నిర్మించడానికి ఆయన తన జీవితాన్నే త్యాగం చేశారని పేర్కొన్నారు. న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, సామాజిక సంఘసంస్కర్తగా బాబాసాహెబ్ భారతీయుల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోతారని కొనియాడారు. పార్టీ నాయకులు ఉమ్మడి వెంకట్రావ్, ఆర్ఎస్ నాయుడు, నాగమణి, విన్నకోట వెంకటేశ్వరరావు, సీహెచ్ సుబ్బారావు, నీలాపు దుర్గాప్రసాద్‌రెడ్డి, మీసాల సత్యనారాయణ, బాలనాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

వాంబేకాలనీలో 'జనంలో మనం' స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సంస్థ గౌరవ అధ్యక్షుడు భోగాల అనిల్‌కుమార్, అధ్యక్షుడు పాదిగింటి నాగరాజు, ఉపాధ్యక్షుడు జనమాల శ్రీనివాస్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అంబేడ్కర్ చేసిన సేవలను వివరిస్తూ వాంబేకాలనీ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. 500 మంది ప్రజలకు పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. సంస్థ సభ్యులు వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, యోహాను, సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



61వ డివిజన్‌లో వైఎస్సార్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే విష్ణు, కార్పొరేటర్ రమాదేవి, వైఎస్సార్‌సీపీ నాయకులు.



సింగ్‌నగర్‌లో అంబేడ్కర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్సీ రుహుల్లా, కార్పొరేటర్ షాహీనాసుల్తానా, వైఎస్సార్‌సీపీ నాయకులు.

సింగ్‌నగర్ మాకినేని బసవపున్నయ్య మున్సిపల్ స్టేడియంలో వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మల్లాది విష్ణు, డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజ పాల్గొని అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎన్‌జీబీఎం ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో డీవీఎస్ రామలింగరాజు, పీవీడీ ప్రసాద్, సాయిబాబు, ఎస్‌కే మస్తాన్ తదితరులు పాల్గొన్నారు. 62వ డివిజన్ వైఎస్సార్‌సీపీ కమిటీ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి ఎల్‌బీఎస్‌నగర్‌లో నిర్వహించారు. కార్పొరేటర్ అలంపూరు విజయలక్ష్మీ ముఖ్యఅతిథిగా విచ్చేసి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానికులకు మిఠాయిలు పంపిణీ చేశారు. వైఎస్సార్ సీపీ నాయకులు వేము హైమావతి, బుజ్జి, రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మధురానగర్: 32వ డివిజన్ శాంతి నగర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి సీపీఐ డివిజన్ కార్యదర్శి డీబీకే రావు, చిరుతోటి శ్రీధర్ పూలమాల వేసి నివాళులర్పించి స్వీట్లు పంచారు. కార్యక్రమంలో నాయకులు డి. సీతారావమ్మ, పత్తిపాటి రాజు, జి. రాహేలమ్మ, కె. పద్మ, బి. రాజ్యలక్ష్మి, బుజ్జి, విమల్ తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయ సాధనకు సీఎం జగన్ కృషి

మధురానగర్(విజయవాడసెంట్రల్):బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని... అంబేడ్కర్ ఆశయ సాధనకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని ఏపీ ఫైబర్ నెట్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పూనూరు గౌతంరెడ్డి తెలిపారు. వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ కార్యాలయంలో శుక్రవారం భారతరత్న, భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గౌతంరెడ్డి మాట్లాడుతూ విజయవాడ నడిబొడ్డున 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటుచేయడం గర్వకారణమన్నారు. మాజీ కార్పొరేటర్ యాదల శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ 61 డివిజన్ అధ్యక్షులు బల్లం కిషోర్, నాయకులు కమ్మిలి రత్నకుమార్, ఎస్సీ నాయకులు, న్యాయవాది గుడ్డేటి అనిల్, మహిళా నాయకురాలు లక్కం రాజు సునీత, నాయకులు సామంతపూడి చిన్నా, జీ దత్తు, ఓ దుర్గారావు తదితరులు పాల్గొన్నారు. బావాజీపేటలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి కృష్ణా జిల్లా ప్రధాన కార్యదర్శి వీరంకి గోకర్ణేశ్వరరావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన అంబేడ్కర్ సేవలను కొనియాడారు. దాహార్తులు, పాదచారులకు మజ్జిగ పంపిణీ చేశారు. అంబేడ్కర్ యువజన సంఘం నాయకులు అనిరుద్రుడు పోతుల విల్సన్ రాజు , నాయకులు కొండాయగుంట రాము,డా.బ్రహ్మదేశం సోషల్ సర్వీస్ సొసైటీ అధ్యక్షులు బీ వసంత కుమార్ సభ్యులు ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు. మాచవరం ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ కళాశాలలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిలో ప్రిన్సిపాల్ కె భాగ్యలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొని అంబేడ్కర్ విగ్రహానికి గజమాలను వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. రిటైర్డ్ ఆర్ఐఓ ఎం.రాజారావు, కార్పొరేటర్ అంబడిపూడి నిర్మల కుమారి, ఇన్‌కంట్యాక్స్ ఆఫీసర్ రాఘవులు, అఖిలభారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు పి.మాలకొండయ్య యాదవ్, శేఖర్, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సుబ్బారావు కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



32వ డివిజన్ శాంతినగర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

27వ డివిజన్ దుర్గాపురంలో కార్పొరేటర్ కొండాయగుంట మల్లీశ్వరి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ నాయకులు కె.రాము తదితరులు పాల్గొన్నారు. 31వ డివిజన్ అంబేడ్కర్ కాలనీలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి కార్పొరేటర్ పెనుమత్స శిరీష పూలమాల వేసి నివాళులర్పించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకటేశ్వరరావు, బెజ్జం రవికుమార్, ఏ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): భవానీపురం 42వ డివిజన్ పరిధిలో అప్నా బజార్ సెంటర్‌లో హెచ్‌బీ కాలనీ ఎస్సీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. సంఘం ప్రతినిధులు, స్థానిక కార్పొరేటర్లు బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎస్సీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జెట్టి రామారావు, కార్యదర్శి దాసరి బుజ్జి, కోన సురేష్, మాతే విజయరాజు, పెయ్యల క్రీస్తు దాసు, జోసెఫ్, జి కనకరాజు, దాసరి కోటి, డేవిడ్ రాజు, ప్రభుకిరణ్ పాల్గొన్నారు.

మధురానగర్(విజయవాడసెంట్రల్):32వ డివిజన్ బసవతారకనగర్, శాంతినగర్, వైఎస్సార్ సీపీ నాయకులు ఒగ్గు గవాస్కర్ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నాయకులు చింతా పెద్ది రాజు, లాజర్, బి. సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు..

ముత్యాంపాడులో ఎన్‌టీఆర్ జిల్లా వైఎస్సార్ సీపీ డాక్టర్ సెల్ అధ్యక్షుడు అంబటి నాగ రాధాకృష్ణ యాదవ్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బీసీసెల్ సెక్రటరీ బంకా వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. మాచవరం ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రవిశేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొని అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జీసీజీటీఏ ఉమ్మడి కృష్ణా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కేఆర్‌జీ శేషుకుమార్, జీసీఎల్ఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొల్లేటి రమేష్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జి.నాగార్జున, ఎం.శ్యాంబాబు తదితరులు పాల్గొన్నారు. మాచవరం వాణీ స్కూల్లో లయన్స్ క్లబ్ సభ్యులు న్యాయవాది అంజూరి శేషుబాబు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.



అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పార్టీ నాయకులు



ర్యాలీగా వెళ్తున్న అంబేడ్కర్ అభిమానులు



దుర్గాపురంలో నివాళులర్పిస్తున్న దృశ్యం

యువతకు అంబేడ్కర్ స్ఫూర్తి

విజయవాడ కల్చరల్:యువతకు స్ఫూర్తినిచ్చిన మహనీయుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ అని ఉద్యావన శాఖ అధికారి వినయ్ ఆనంద్ అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో గాంధీనగర్‌లోని కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి నిర్వహించారు. వినయ్ ఆనంద్ మాట్లాడుతూ బీఆర్ అంబేడ్కర్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. సంస్థ వ్యవస్థాపకుడు డేవిడ్‌రాజు మాట్లాడుతూ భారతీయలకు పరమపూజ్యనీయుడు అంబేడ్కర్ అన్నారు. చిత్రపటానికి పూలమాలతో ఘన నివాళులర్పించారు. వివిధ సంస్థల ప్రతినిధులు చింతకాయల చిట్టిబాబు, ఎంవీ పతి. జోషి. సీహెచ్ నరసింహారావు, బీవీ వీరభద్రరావు,జ్ఞానకిషోర్,మాంతి రమణరావు తదితరులు పాల్గొన్నారు. మురగా చారిటబుల్ సంస్థ చైర్మన్ ఒమ్మి రమాశంకర్ ఆధ్వర్యంలో పేదలు అన్నదానం నిర్వహించారు.



అంబేడ్కర్ జయంతిలో వినయ్ ఆనంద్, డేవిడ్‌రాజు తదితరులు

ప్రజల ముంగిటకే సంక్షేమ ఫలాలు

ఎమ్మెల్యే మల్లాది విష్ణు

అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్):ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలనలో రాష్ట్రంలో సంతోషంగా లేని వ్యక్తులు ఎవరైనా ఉన్నారంటే అది చంద్రబాబు, లోకేష్‌లే అని, వారిద్దరూ పెద్ద సైకోలని ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్, ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. 61వ డివిజన్ వాంబేకాలనీ హెచ్‌బ్లాకులో 262వ సచివాలయం పరిధిలో 'జగనన్నే మా భవిష్యత్తు', 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. కార్పొరేటర్ ఉమ్మడి రమాదేవితో కలిసి ఆయన ఇంటింటికి తిరిగి లబ్ధిదారులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలుచేసి చూపారని తెలిపారు. సంక్షేమ ఫలాలను ప్రజల ముంగిటకే అందిస్తుండడంతో రాష్ట్రంలోని ప్రతి కుటుంబం జగనన్నే మా భవిష్యత్తు అనే నినాదాన్ని గట్టిగా చాటిచెబుతున్నాయన్నారు. గత టీడీపీ పాలనలో ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా గాలికొదిలేశారని ధ్వజమెత్తారు. కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే చంద్రబాబుకు ప్రజలు గుర్తుకు వస్తారన్నారు. తమ ఉనికిని కాపాడుకోవడం కోసమే చంద్రబాబు, లోకేష్‌లు పర్యటనలు చేస్తున్నారన్నారు. ప్రజల మద్దతు వారికి లభించకపోవడంతో రెచ్చగొట్టేలా ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. టీడీపీ హయాంలో రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టివేశారని, ప్యాకేజీ తీసుకొని ప్రత్యేక హోదాను సమాధి చేశారని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమర్థవంతమైన నాయకత్వంలో రాష్ట్రం సస్యశ్యామలంగా ఉందన్నారు. 2024 ఎన్నికల్లో మరోసారి సీఎం జగన్‌కు రాష్ట్ర ప్రజలంతా పట్టం కడతారని స్పష్టం చేశారు. వైఎస్సార్ సీపీ నాయకులు నాలం బాబు, ఆర్ఎస్ నాయుడు, నాగమణి, వెంకటేశ్వరరావు, మీసాల సత్యనారాయణ, బాలనాగమ్మ పాల్గొన్నారు.



స్టిక్కర్లు అంటించి కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే విష్ణు, కార్పొరేటర్ రమాదేవి

కారు యజమానిపై దాడి

పెనమలూరు: కారు యజమానిపై దాడి చేసిన పలువురిపై పెనమలూరు పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. సీఐ ఎం.కిషోర్‌బాబు కథనం మేరకు.. విజయవాడ కృష్ణలంక బాలాజీనగర్‌కు చెందిన చింతమనేని శరత్‌కుమార్ కానూరు ఆటోనగర్‌కు వ్యక్తిగత పనిపై కారులో వచ్చాడు. కారును రోడ్డుపక్కన పార్కు చేసి టింబర్ డిపోలోకి వెళ్లాడు. అతను తిరిగి వచ్చి చూసేసరికి అతని కారును లారీ ఢీకొట్టింది. ఈ విషయమై కానూరు మురళీనగర్‌కు చెందిన లారీ యజమాని ఎస్.కిషోర్‌ను కారు యజమాని శరత్‌కుమార్ నిలదీశాడు. లారీ యజమాని కిషోర్, అతని వద్ద పని చేసే వేమూరి సురేంద్రకుమార్, ఎండీ సద్దాంహుస్సేన్, సురేష్, పండు కలిసి సురేంద్రకుమార్‌పై దాడి చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ప్రార్థనలతో సర్వ మానవాళికి రక్షణ

డెప్యూటీ సీఎం అంజాద్ బాష

గుణదల (విజయవాడ తూర్పు): రంజాన్ మాసంలో ముస్లింలు క్రమశిక్షణతో చేసే ప్రార్థనలు సర్వమానవాళికి రక్షణ కల్పిస్తాయని డెప్యూటీ సీఎం అంజాద్ బాష అన్నారు. గురునానక్ కాలనీలోని ఎన్ఏసీ కల్యాణ మండపంలో శుక్రవారం సాయంత్రం ఇఫ్తార్ విందు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ పండుగ త్యాగానికి ప్రతీక అన్నారు. రంజాన్ మాసంలో ముస్లింలు పవిత్రంగా నిర్వహించే ప్రార్థనలు ప్రజలదరికీ క్షేమాన్ని కలిగిస్తాయని పేర్కొన్నారు. అల్లా ప్రవక్త ఖురాన్ గ్రంథం ద్వారా మనకు నేర్పించిన నీతి మార్గంలో నడుచుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ సోదర భావంతో స్నేహ పూర్వకంగా మెలగాలని కోరారు. అనంతరం వైఎస్సార్ సీపీ తూర్పు ఇన్చార్జ్ దేవినేని అవినాష్ మాట్లాడుతూ ముస్లింల సంక్షేమానికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. మైనారిటీలకు ప్రభుత్వం అండగా ఉటుందని తెలిపారు. దీనిలో భాగంగా మసీద్ ఇమామ్‌లకు గౌరవ వేతనం ఇవ్వడం జరుగుతోందన్నారు. కులమతాలకు అతీతంగా రాష్ట్రంలో సంక్షేమ పాలన సాగుతోందన్నారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని వివరించారు. మేయర్ రాయన భాగ్యలక్ష్మి, వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షుడు బొప్పన భవకుమార్, సీనియర్ నాయకులు కడియాల బుచ్చిబాబు, ముస్లిం మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఆసిఫ్, జిల్లా వక్ఫ్ బోర్డ్ చైర్మన్ సుభాని తదితరులు పాల్గొన్నారు.



ఇఫ్తార్ విందులో పాల్గొన్న డెప్యూటీ సీఎం అంజాద్‌బాష, దేవినేని అవినాష్ తదితరులు

వెల్‌నెస్ సెంటర్లను సద్వినియోగం చేసుకోవాలి

పెనమలూరు: గ్రామాల్లో హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్ల సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ జి.గీతాబాయి సూచించారు. ఆయుష్మాన్ భారత్ కార్యక్రమంలో భాగంగా హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్లను ఏర్పాటు చేసి ఐదేళ్లు పూర్తికావడంతో పెనమలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ గీతాబాయి మాట్లాడుతూ.. వెల్‌నెస్ సెంటర్లు ఉదయం తొమ్మిది నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు అందరికీ అందుబాటులో ఉంటాయన్నారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులు, మధుమేహం, రక్తపోటు బాధితులకు ఈ సెంటర్లలో ఉచిత వైద్య సేవలు అందుతాయని పేర్కొన్నారు. ఈ హెల్త్ సెంటర్లకు 104 వైద్య సేవలు అనుసంధానంగా ఉంటాయన్నారు. ప్రోగ్రామ్ అధికారులు సుదర్శన్‌బాబు, విజయభారతి, వైద్యులు బిజిలీ శ్రీనివాస్, రవికుమార్, రాజా, సీహెచ్‌ఓ కుమార్, డీఎంఓ రామారావు పాల్గొన్నారు.



అవగాహన ర్యాలీలో పాల్గొన్న జిల్లా వైద్యాధికారి గీతాబాయి తదితరులు